www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
29 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బొంతపల్లిలో 6 లక్షల రూపాయల సొంత నిధులతో భగత్ సింగ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

3



## ముహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శనీయం

- బీఆర్ఎస్ యువనేత ఎం.డి. మేరాజ్ ఖాన్
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

3



## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

- ఆరు డిక్లరేషన్లను ఖచ్చితంగా అమలు చేస్తాం.
- బీఆర్ఎస్-బీజేపీ దొంగ హామీలు నమ్మి మోసపోవద్దు

5




### మాదిగలకు ద్రోహం చేసిన

# పార్టీలేవి బాగుపడలేదు

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

- శీతాకాల పార్లమెంట్ సమావేశాలో బిల్లు కోసం కేంద్రంపై యుద్ధం చేద్దాం.
- అక్టోబర్ 4న అలంపూర్ నుండి మాదిగల మహా పాదయాత్ర
- నవంబర్ 4న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్
- షాద్ నగర్ సభలో మందకృష్ణ మాదిగ కీలక వ్యాఖ్యలు
- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంస్థల రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం

**షాద్ నగర్,విశాలభారతి:** మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతారని ఎదురు చూసిన మాదిగలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిరాశను మిగిల్చిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచారం వ్యక్తం చేశారు. షాద్నగర్ పట్టణంలోని దేవి కన్వెన్షన్ హాలులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంద సంఘాల రాష్ట్రస్థాయి సన్నాహక సదస్సు తీగల ప్రదీప్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం ప్రస్తుతం కీలక దశలో ఉందని అన్నారు. మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతారని ఎదురు చూసిన మాదిగలకు కేంద్ర ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమైన కేంద్రం కావాలనే నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. అయితే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను విచారణకు స్వీకరిస్తామని

..మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ జోష్ కార్యకర్తలు బెహోష్



- ఎవరికి వారే యమునా తీరే -కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అయోమయం
- శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ గట్టెక్కేనా..!

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ లో నగర శివారు తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. సభకు రాష్ట్రం నాలుమూలాల నుంచి పెద్ద సంఖ్యలో జనాలు తరలి వచ్చారు.ఈ సందర్భంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలను ప్రకటించారు.ఈ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత చర్చ జరుగుతోంది.మహాలక్ష్మి పథకం కింద మహిళాలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామని ప్రకటించింది.సిలిండర్ రూ. 500 లకే

..మిగతా 2 లో



## 'లింగ తటస్థత' పై అవగాహన

**పటాన్‌చెరువిశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని విద్యార్థి సంఘాలైన వస్త్రనోవా, ది వేవ్, డిబేట్ సొసైటీ, ఎథోస్లు సంయుక్తంగా 'బియాండ్ బెస్టరీ ఎంబ్రేసింగ్ జెండర్ న్యూట్రాలిటీ' (ద్వి లింగానికి మించి లింగ తటస్థను స్వాగతించడం) అనే అంశంపై రెండు రోజుల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించాయి. లింగ తటస్థత భావనను విద్యార్థులందరికీ పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, లింగ తటస్థత గణనీయమైన గుర్తింపును పొందింది. 2019లో, మెరియం వెబ్ స్టర్ నాన్‌బెనరీ సర్వనామం 'వారు'గా ప్రకటించారు. ఇది లింగతటస్థ భాష, దానిపై పెరుగుతున్న అవగాహనను

..మిగతా 2 లో



## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్

### విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

పటాన్ చెరు విశాలభారతి : గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం గుమ్మడిదల, బొంతపల్లి గ్రామాలలో యువజన సంఘుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అందరికీ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల

..మిగతా 4 లో



అల్వాల్ పోలీస్ స్టేషన్లో మట్టి వినాయకుని ప్రతిష్టించి 11 రోజులు పూజలు అందుకున్న వినాయకుడు గురువారం పోలీస్ స్టేషన్ సిబ్బంది డప్పు మేళాలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు

## ఆసుపత్రిలో పేద ప్రజలకు పండ్ల పంపిణీ



**శామీర్ పేట్, విశాలభారతి:** అక్సా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్.వి.ఎమ్. హాస్పిటల్ లో పేద ప్రజలకు ఉచితంగా పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంఘ అధ్యక్షుడు షేక్ మహబూబ్ జానీ, ఉపాధ్యక్షులు ఎండి మక్బూల్, సెక్రటరీ ఇమ్రాన్, జెంట్స్ సెక్రెటరీ రెహమాన్, ట్రెజరర్ సభ్యులు సయ్యద్, వాసీం అక్బర్ సయ్యద్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పిఎస్ ను సందర్శించిన ఏసిపి ఆకుల శ్రీనివాస్




**మేడిపల్లి, విశాలభారతి:** మల్కాజ్ గిరి నూతన ఏసీపీ ఆకుల శ్రీనివాస్ మేడిపల్లి పీఎస్ ను సందర్శించారు. నూతన ఏసీపీగా ఛార్జ్ తీసుకున్న మొదటి రోజే మేడిపల్లి పీఎస్ కు రావడం విశేషం. అనంతరం గణేశుని నిమజ్జం చివరి రోజు కాబట్టి ఏర్పాట్లను పర్యవేక్షించి సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతీ నిమజ్జ ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తూ ఏర్పాటు చేశామని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా నూతన ఏసీపీ శ్రీనివాస్ కు సీఐ సైదులు, ఎస్ఐ కృష్ణయ్య, ప్రభాకర్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## రూ.11 లక్షలకు పలికిన పాటి గణేష్ లడ్డూ

**సొంతం చేసుకున్న సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్**

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు మండలం పాటి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. బుధవారం రాత్రి పాటి గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నెలకొల్పిన గణేష్ లడ్డు వేలం పాట పోటా పోటిగా కొనసాగొంది. వేలంపాటలో గ్రామ సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ రూ.11 లక్షల 1 రూపాయికి లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ మాట్లాడుతూ... పాటి గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే గ్రామస్తులు అందరం కలిసి గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నామన్నారు. కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలతో పాటు ప్రతి పండుగను గ్రామస్తులందరం కలిసిమెలిసి జరుపుకుంటున్నట్లు తెలిపారు. వినాయకుడి కృపతో గ్రామస్తులందరు ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.







## మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలేవి బాగుపడలేదు

- **ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**
- **శీతాకాల పార్లమెంట్ సమావేశాలో బిల్లు కోసం కేంద్రంపై యుద్ధం చేద్దాం.**
- **అక్టోబర్ 4న అలంపూర్ నుండి మాదిగల మహా పాదయాత్ర**
- **నవంబర్ 4న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్**
- **షాద్ నగర్ సభలో మందకృష్ణ మాదిగ కీలక వ్యాఖ్యలు**
- **ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంస్థల రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం**

**షాద్ నగర్,విశాలభారతి:** మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతారని ఎదురు చూసిన మాదిగలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిరాశను మిగిల్చిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచారం వ్యక్తం చేశారు. షాద్నగర్ పట్టణంలోని దేవి కన్వెన్షన్ హాలులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల రాష్ట్రస్థాయి సన్నాహక సదస్సు తీగల ప్రదీప్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం ప్రస్తుతం కీలక దశలో ఉందని అన్నారు. మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడుతారని ఎదురు చూసిన మాదిగలకు కేంద్ర ప్రభుత్వం నిరాశను మిగిల్చిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమైన కేంద్రం కావాలనే నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. అయితే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను విచారణకు స్వీకరిస్తామని తెలుపడం హర్షణీయమని అన్నారు. వచ్చే రెండు నెలల సమయం ఎస్సీ వర్గీకరణకు అత్యంత కీలకమైనవని అన్నారు. ప్రధానమంత్రి వరంగల్ లో మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో సంపూర్ణ మెజారిటీ ఉన్న ఈ సమయంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ద్రోహం చేసినట్లే జాతి భావిస్తుందని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలేవి బాగుపడలేదని, బిజేపీ కుడా ఆ దుస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. నవంబరులో జరుగబోయే పార్లమెంట్ సమావేశాలే చివరిగా ఉంటాయి. కావున చావో రేవో తేల్చుకోవాడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇకపై ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించేలా యుద్ధంకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం అక్టోబర్ 4వ తేదీన అలంపూర్ నుండి మాదిగల మహా పాదయాత్ర ప్రారంభం చేస్తున్నామని అన్నారు. ఆ పాదయాత్రకు మద్దతుగా ప్రతి నియోజక వర్గంలో పాదయాత్రలు చేపట్టి రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 లక్షల మాదిగ కుటుంబాలను సందర్శించి ప్రతి కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నవంబరు 4వ తేదీన హైదరాబాద్ లో లక్షలాది మందితో మాదిగల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జీ నరేంద్ర బాబుమాదిగ, ఎమ్మెస్పి సీనియర్ నేత జానకి రామయ్య చౌదరి, జాతీయ అధ్యక్షులు సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహా మాదిగ,మహిళా నాయకురాలు జెపి లత మాదిగ, బుర్రి సతీష్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, జంగయ్య, పెద్ద గీత మాదిగ, మల్లేపాక వెంకన్న మాదిగ, జాతీయ నేతలు గోపాల్ రావు మాదిగ, స్థానిక నేతలు అనంతయ్య, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## 'లింగ తటస్థత' పై అవగాహన



**పటాన్చెరువిశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని విద్యార్థి సంఘాలైన వస్త్రనోవా, ది వేవ్, డిబేట్ సొసైటీ, ఎథోస్లు సంయుక్తంగా 'బియాండ్ బైనరీ ఎంబ్రేసింగ్ జెండర్ న్యూట్రాలిటీ' (ద్వి లింగానికి మించి లింగ తటస్థను స్వాగతించడం) అనే అంశంపై రెండు రోజుల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించాయి. లింగ తటస్థత భావనను విద్యార్థులందరికీ పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, లింగ తటస్థత గణనీయమైన గుర్తింపును పొందింది. 2019లో, మెరియం వెబ్ స్టర్ నాన్‌బైనరీ సర్వనామం 'వారు'గా ప్రకటించారు. ఇది లింగతటస్థ భాష, దానిపై పెరుగుతున్న అవగాహనను ప్రతిబింబిస్తుంది. అప్పటి నుండి, వివిధ కార్యాలయాలు, బ్రాండ్లు, భారతీయ సినిమా కూడా ఈ భావనను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి దోహదపడింది. ఈ రెండు రోజుల కార్యక్రమం విభిన్న కమ్యూనిటీలలోని లింగ తటస్థత భావనను పరిశోధించడమే కాక, లింగతటస్థంగా గుర్తించే వ్యక్తుల గురించి లోతైన అవగాహనను అందించింది. లింగ వైవిధ్యాన్ని స్వీకరించడం, గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించారు. ముఖ్యమైన సామాజిక సమస్యల గురించి జ్ఞానం, అవగాహనతో విద్యార్థులకు సాధికారత కల్పించింది.

**గాంధీ జయంతి సందర్భంగా వ్యాసరచన, పోస్టర్ పోటీలు..**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) గురువారం వ్యాస రచన, గోడ పత్రికల రూపకల్పన (పోస్టర్ డిజైన్) పోటీలను నిర్వహించింది. '21వ శతాబ్దంలో గాంధీ ఔచిత్యం' అనే అంశంపై వ్యాసరచన పోటీ, 'గాంధీ శాంతి ఆలోచన'పై పోస్టర్ల రూపకల్పన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభను, సృజనాత్మకతను చాటారు. ఈ సందర్భంగా జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ మాట్లాడుతూ, గాంధీజీని చాలా భిన్నమైన, అద్భుత వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన ఆలోచనలు, ఆదర్శాలను మరోసారిగుర్తుచేసుకుంటున్నందుకు అభినందించారు. గాంధీ బోధనల ప్రాముఖ్యతను డెరైక్టర్ నొక్కి చెప్పడంతో పాటు ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని సజీవంగా ఉంచుకుని ముందుకు సాగాలని కోరారు. గీతంలో నెలకొల్సిన గాంధీ విగ్రహానికి డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు పూలుచల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన భజనలు ఆహూతులందరినీ ఆకట్టుకున్నాయి.





# ప్రశాంతంగా గణనాథుల నిమజ్జనం

**రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్**

**విశాల భారతి, హైదరాబాద్:** రాచకొండ పరిధిలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా కాప్రా, సఫిల్ గూడ, ఎదులాబాద్ చెరువుల వద్ద నిమజ్జనం ఏర్పాట్లను కమిషనర్ డీఎస్ చౌహాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేశ్ నిమజ్జనం సజావుగా సాగేలా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఈసారి పూర్తిగా ఆటోమేటిక్ క్రేన్ యంత్రాలను ప్రతి చెరువు సరస్సుల దగ్గర ఏర్పాటు చేశామని తెలిపారు. నిమజ్జనం జరిగే మార్గాలలో సామాన్య ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసు విభాగం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ వంటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కమిషనర్ వెంట రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర మరియు ఇతర అధికారులు ఉన్నారు.




# గణేష్ లడ్డూ సొంతం చేసుకున్న ముఖేష్ రెడ్డి

**వేలంలో రూ.2.56 లక్షలు పలికిన లడ్డూ**



**పటాన్ చెరువిశాలభారతి:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ ఎంఐజీ కాలనీలోని ఏ పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను గుండాల ముఖేశ్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. న్యూ ఎంఐజీలో గణేష్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు. లంబోదరుడికి నిత్యం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన గణేశుని లడ్డూ వేలం పాటలో రూ.2.56.000 లకు ముఖేష్ రెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని లడ్డూ తనకు దక్కడం తన అదృష్టమని తెలిపారు.





# యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **బొంతపల్లిలో 6 లక్షల రూపాయల సొంత నిధులతో భగత్ సింగ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ**

**పటాన్ చెరు(గుమ్మడిదల)విశాలభారతి:** అతి పిన్న వయసులో దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామంలో భగత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 6 లక్షల 50 వేల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ కాంస్య విగ్రహాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం వేలాది మంది తమ విలువైన జీవితాలను త్యాగం చేశారని, భగత్ సింగ్ త్యాగం యువతలో కొత్త స్ఫూర్తిని రగిలించిందన్నారు. ఎన్ని రోజులు బతికాము అన్నది ముఖ్యం కాదని, బతికినన్ని రోజులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలన్న భగత్ సింగ్ ఆశయాన్ని కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముహమ్మద్ ప్రవక్త జీవితం ఆదర్శనీయం

- **బీఆర్ఎస్ యువనేత ఎం.డి. మేరాజ్ ఖాన్**
- **ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**



**పటాన్ చెరువిశాలభారతి**: ముహమ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శనీయమని బీఆర్ఎస్ పార్టీ యువ నేత ఎం.డి.మేరాజ్ ఖాన్ అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పట్టణ ముస్లిం యువకుల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జయంతి (మిలాద్ ఉన్ నబీ) సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి మేరాజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఇస్లాం అంటే శాంతి సందేశం అని, ముహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయమన్నారు. మహమ్మద్ ప్రవక్త తన జీవిత కాలం అంతా నిరుపేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. మతసామరస్యం, సోదరభావం, ఇతరుల పట్ల ప్రేమ ప్రవక్త చూపిన మార్గాలని తెలిపారు. ప్రవక్త నడిచిన బాటలో ప్రతి ఒక్కరూ కొనసాగాలని సూచించారు. మిలాద్ ఉన్ నబీ, గణేష్ నిమజ్జనం ఒకే రోజు రావడంతో ముస్లింలు తమ ర్యాలీని రద్దు చేయడం గంగా జామున తెహజీబ్ కు నిదర్శనం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమెర్, సోహైల్, ఒమర్, ఇబ్రహీం, షకీల్, వసీం, జలీల్, ముజీబ్, దాదా పీర్, తదితరులు పాల్గొన్నారు.



# నందికంటి శ్రీధర్ కే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

- **బహుజనులు రాజ్యాధికారం చేయకూడదా**
- **ప్రతి పార్టీ బహుజనలకు మోసం చేస్తూనే ఉంది**
- **మల్కాజ్ గిరి ఎమ్మెల్యే నందికంటి శ్రీధర్ కు కేటాయించాలి**
- **లేనియెడల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తాం**

**అల్వాల్,విశాలభారతి:** అల్వాల్ లో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నప్పుడు నందికంటి శ్రీధర్ ఒక్కడే కార్యకర్తలను నాయకులను కాపాడుకుంటూ పార్టీని ఎప్పుడు కాపాడుకుంటూ వచ్చాడు. అలాంటిది ఇప్పుడు మైన్నంపల్లి హనుమంతురావుకు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే నందికంటి అనుచరులకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చాలా బాధాకరంగా ఉందని చంద్రశేఖర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంచి నిర్ణయం తీసుకొని ఎమ్మెల్యే టికెట్ నంది కంటి శ్రీధర్ కు ఇవ్వాలని లేనియెడల కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ మూకుమ్మడిగా రాజీనామా చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పేశారు. రేవంత్ రెడ్డి మోసకరమైన ప్రవర్తనను మాని నిజమైన నాయకునికి పనిచేసే నాయకుని సమర్థవంతమైన నాయకునికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు అంతా ఏకమై అందరూ నంది కంటి శ్రీధర్ ఏదైతే నిర్ణయం తీసుకుంటాడో ఆ నిర్ణయాన్ని మేమందరం ఏకీభవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. చంద్రశేఖర్, డోలి రమేష్, సీఎల్ యాదగిరి, అశోక్ రెడ్డి, సంజీవ, ప్రభాకర్, సంతోష్ రెడ్డి ,నిరంజన్, సూర్య ప్రకాష్ రెడ్డి ,పవన్ కుమార్, వీనస్ మేరీ, సుహాసిని, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు






# పత్ని పదవిపై పతి పెత్తనం

- మంత్రి మల్లారెడ్డికే ముచ్చెమటలు పట్టించిన ఘనుడు
- బొమ్మరాసిపేటలో పలు వార్డు ప్రజలకు చుక్కలు చూపిస్తున్న వైనం
- ఇష్టారాజ్యంగా వ్యవహరస్తు అందినకాడికి దండుకుంటున్న సర్పంచ్

**శామీర్‌పేట విశాలభారతి:**

గ్రామ పరిపాలనకై రాజ్యాంగ బద్దంగా ప్రజల చే ఎన్నుకోబడ్డ మహిళలకు స్వేచ్ఛ లేకుండా పోతోంది. పురుషాధిక్యం
తాము అనుకున్న లక్ష్యలను చేరుకోలేక పతుల చాటున సతులుగా మిగిలిపోతున్నారు. గ్రామ ప్రథమ పౌరురాలిగా ప్రజలే ఎన్నుకోని అధికారం ఉన్నా అర్థాంగిగా మారి మగువ పత్ని మాట జవ దాటలేక వంటింటి కుందేలు అన్నచందంగా నిరుస్తాహ పడుతున్నారు. రాజ్యాధికారంలో మహిళలు రాణించాలంటే వారికి స్వేచ్ఛనిచ్చి పురుషాధిక్య అహంకారులు కొంగుచాటు రాజకీయం మానుకోవాలని ఆ గ్రామంలోని పలువురు రాజకీయ విశ్లేషకులు భాహాటంగానే విమర్శిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే
మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట గ్రామ పంచాయతీలో మహిళా సర్పంచ్ అయినప్పటికీ పేరుకే సర్పంచ్‌గా ఉండడం గత నాలుగున్నర సంవత్స రాలుగా పంచాయతీకి తీరని భారంగా పరిణ మిస్తోందని పలువురు ఆ గ్రామ పెద్దలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.తన పత్ని సర్పంచ్ అయినప్ప టికీ తానే సర్పంచ్‌గా వ్యవహరిస్తు పంచాయతీ సిబ్బందిని సైతం తన గుప్పెట్లో పెట్టుకోని వ్యవ హారాలు నడిపించడంలో నయా సర్పంచ్ ఎంతో సిద్దహస్తుడు. గ్రామ పంచాయతీలో ఏమి జరుగా లన్నా, ఎవరికి ఏ అవసరం తీరాలన్నా, నాటకారి నయా సర్పంచ్ కన్నుసన్నల్లో జరుగాల్సిందే. ఎవరికైనా ఏదైనా అవసరం వచ్చి పంచాయతీలో అడుగు పెడితే నయా సర్పంచ్‌కు సమాచారం చే రాల్సిందే. లేదంటే తనను కాదని వెల్లిన వారిని ఎలా ఇబ్బంది పెట్టాలో, తన దారిలోకి ఎలా తెచ్చు కోవాలో అనే విషయంలో వివరం తెలిసిన నిష్ణాతు డని ఆ గ్రామంలోని యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నయా సర్పంచ్ చేష్టలు పలు వార్డు ప్రజలకు తప్పని తిప్పలు**

తాను సర్పంచ్ కాకున్నా అధికారం అండతో గ్రామంలోని 4వ, 5వ వార్డులోని ప్రజలను ఏదో ఒక వంకతో అనేక ఇబ్బందులు గురిచేస్తున్నా డనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆ రెండు వార్డు ప్రజలను మాత్రమే తీవ్ర ఇబ్బం దులకు గరిచేయడం వెనుకాల మతలబు ఏమి టోనని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ప్రథమ పౌరురాలి ఇంటి మనిషిగా సేవలందించాల్సింది పోయి ప్రజలను ఇబ్బందు లకు గురిచేయడం ఆయన రాజకీయ భవిష్యత్తుకే మచ్చగా పరిణమిస్తోందని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
దేనికైనా నయా సర్పంచ్ అనుమతి కావాల్సిందే బొమ్మరాశిపేట గ్రామంలో ఇల్లు కట్టాలన్నా, విల్లా నిర్మించాలన్నా, గోదాం ఏర్పాటు చే యాలన్నా, పరిశ్రమ స్థాపించాలన్నా నయా సర్పంచ్ అనుమతి పొందితే చాలు ఇక హెచ్. ఎం.డి.ఏ అయినా రేరా అయినా టిఎస్ఐపాస్ అయినా బిపాస్ అయినా అనుమతి అవసరం లేదు. అన్ని తానై నిర్మించేందుకు చకాచక్ పనులు అవే జరిగిపోతాయంటే ఎంతటి ఘనుడో ఇట్టే అర్థం చేసుకోవచ్చునని పలువురు ఆరోపిస్తు న్నారు.

**ప్రభుత్వ ఆధాయానికి భారీ గండి**

నయా సర్పంచ్ చేష్టలతో పంచాయతీకి రావా ల్సిన ఆధాయానికి భారీ గండి పడుతోంది. గ్రా మాభివృద్ధికి ఉపయోగపడాల్సిన పైకం నయా సర్పంచ్ జోబులోకి పోతోంది. దీంతో గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతుల కల్పన సక్రమంగా జరుగక నిత్యం అనేక ఇబ్బందుల కు గురవుతున్నారని పలు కాలనీల వాసులు వాపోతున్నారు.

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

పంచాయతీని తన గుప్పేట్లో పెట్టుకొని శాసిస్తూ ప్రభుత్వ, పంచాయతీ ఆధాయానికి గండి కొ డుతున్న నయా సర్పంచ్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా పంచా యతీకి వార్డు ప్రజాప్రతినిధులుగా ఉంటు నయా సర్పంచ్‌తో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా తీర్మాణాలు చేస్తున్న అందినకాడికి దండుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



# లడ్డును కైవసం చేసుకున్న వంశీకృష్ణ గంగపుత్ర..

**ముషీరాబాద్,విశాల భారతి:** వినాయక చవితిని పురస్కరించుకొని జై గణేష్ యూత్ ఆధ్వర్యం లో గాంధీనగర్ డివిజన్ అరుంధతి నగర్ లో చవితి ఉత్సవాల్లో భాగంగా 11వ రోజుల పాటు వినాయక ఉత్సవాల వేడుకలను ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా 11వ రోజు గణనా థుడు నిమజ్జనానికి తరలి వెళ్తున్న తరుణంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో కైరం కొండ వంచు కృష్ణ గంగపుత్ర పాల్గొని 60,011/రూ పాయలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు కైరంకొండ వంశీ కృష్ణ సుప్రియ దంపతులను సన్మానించి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో చందు, నవీన్, ప్రవీణ్, యాదగిరి, ప్రకాష్, రాజు, శ్రీనివాస్, చరణ్, అరుంధతి నగర్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు కైరం కొండ నర్సింగ్ గంగపుత్ర, కొమ్ము భారతి, కైరం కొండ లలిత, పద్మ, మెరుగు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలి

- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్
- విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



**పటాన్ చెరు విశాలభారతి :** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎన్ఎం ఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. గుమ్మడిదల మండలం గుమ్మడిదల, బొంతపల్లి గ్రామాలలో యువజన సంఘల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడు తూ అందరికీ గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు, సకల శుభాలు కలగాలని ఆకాంక్షిం చారు. యువకులు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నా రు. యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మార్పులు యువతనే సాధ్యమవుతుందని చెప్పారు. ఎన్ఎం ఆర్ యువసేన ద్వారా యువకులు సేవా కార్య క్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా భగత్ సింగ్ జయంతి



**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరి గినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమ రయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. అని ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యపరి చాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగ్ అని భారత స్వాతంత్రోద్యమం లో పోరాడిన అత్యంత ప్రభావశీలి విప్లకారుల్లో అతను ఒకడు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడ పడుతున్నాడు. చరిత్రకారు డు కె.ఎస్. ఫణిక్కర్ ప్రకారం భగత్ సింగ్ భారత దేశంలో ఆరంభ మార్క్సిస్ట్ అని అన్నారు. భగత్ సింగ్ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపన సభ్యుల్లో ఒక్కడు. భారత్ లో బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లమాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడు. హిందుస్థాన్ గణతంత్ర సంఘం (HRA) లో
ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అనతి కాలంలోనే అందులోనే నాయకుల్లో ఒక్కడుగా ఎదిగిన అతను. ఆ తర్వాత దానిని హిందుస్థాన్ సా మ్యవాద గణతంత్ర సంఘం (HSRA) గా మార్చాడు. భారత్ & బ్రిటన్ రాజకీయ ఖైదీలను సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైల్లో 64 రోజులు నిరాహార దీక్షలు చేపట్టాడు. కొనియాడారు.జిల్లా మహిళా సమాఖ్య కార్యద ర్శి లక్ష్మీ మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న విప్లవ కారుడు. భగత్ సింగ్ లాహోర్ లో పోలీస్ ఆఫీసర్ యొక్క హత్యలో పాల్గొన్నందుకు భగత్ సింగ్, రాజ్ గుర్ మరియు సుఖదేవ్ లను 24 మార్చి 1931 ఉరిశిక్ష విధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్నవారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి & అధ్యక్షులు సి.హెచ్ మాధవి & జ్యోతి, బి కే ఎం యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, ఇంద్రా నగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, జి నాగరాజు, బొందయ్య, ఏడుకొండలు, స్వామి, శేఖర్, శివ, పి ఆండాలు, జయమ్మ, సరిత, మేకల లక్ష్మి, యాదమ్మ, కమల పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily
విశాలభారతి తెలుగు దినపత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
శుక్రవారం, 29 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# కాంగ్రెస్ పార్టీ జోష్ కార్యకర్తలు బేహోష్

## ఎవరికి వారే యమునా తీరే -కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అయోమయం

## శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ గట్టెక్కేనా..!



జరిపేటి జైపాల్ టీపీసీసీ కార్యదర్శి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ (ఫైల్ ఫోటో)




ఎస్. సత్యనారాయణ రావు పిసిసి అధికార ప్రతినిధి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హైదరాబాద్ లో నగర శివారు తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం కనిపిస్తోంది. సభకు రాష్ట్రం నాలుమూలాల నుంచి పెద్ద సంఖ్యలో జనాలు తరలి వచ్చారు.ఈ సందర్భంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలను ప్రకటించారు.ఈ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత చర్చ జరుగుతోంది.మహాలక్ష్మీ పథకం కింద మహిళాలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామని ప్రకటించింది.సిలిండర్ రూ. 500 లకే అందిస్తామని,ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించింది.ఈ పథకం మహిళాలను ఆకర్శిస్తోంది. ఒంటరి మహిళలకు, వితంతువులకు,వృద్ధులకు ప్రస్తుతం ఆసరా ఫించన్ రూ.2016 అందుతొంది. కాంగ్రెస్ పార్టీ అందరికి రూ.2500 ప్రకటించింది. సిలిండర్ ధర ప్రస్తుతం తొమ్మిది వందల యాభై ఉండగా,రూ. 500 లకే ఇస్తే పేదలకు ఎంతో ఉపశమనం కల్గుతుంది.కర్నాటకలో అమలు చేస్తున్న ఉచిత బస్సు కూడా మహిళలను ఆకర్శిస్తోంది.రైతు భరోసా కింద ప్రతి ఏట రైతులకు,కౌలు రైతులకు రూ. 15 వేలు,కూలీలకు రూ. 12 వేలు వరి ధాన్యంకు రూ. 500 కలిపి బోనసు ఇస్తామని ప్రకటించింది.ప్రస్తుతం పట్టదారులకు మాత్రమే బిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం 10 వేలు అంద చేస్తోంది.కొత్తగా కౌలు రైతులకు, రైతు కూలీలకు ప్రయోజనం కలిగెలా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.గృహాజ్యోతి కింద ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు నిర్మించుకోవడానికి రూ. ఐదు లక్షలు,యువ వికాసం కింద విద్యార్థులకు ఐదు లక్షలు,చేయూత పథకం కింద పెన్షన్ రూ.4000 ఇస్తామని ప్రకటించింది.ఈ పథకాలు అన్నీ వర్గాలను ఆకర్శింప చేస్తున్నాయి.ప్రజల నుంచి వస్తున్న ఆధరణను కాంగ్రెస్ పార్టీ ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటుందనేదే సందేహంగా మారింది. విజయభేరికి వచ్చిన జనాన్ని చూసి అధికారంలోకి వచ్చినట్లు భావిస్తే భ్రమే అవుతుంది. నియోజక వర్గాలలో పట్టున్న వారికే టిక్కెట్ ఇవ్వడంతో పాటు ఓట్లు చీలిపోకుండా వ్యూహాత్మాకంగా వ్యవహరిస్తేనే విజయం సాధించే అవకాశం ఉంది.

**టికెట్లకు తీవ్రమైన పోటీ.....!**

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించిన తరువాత తెలంగాణాలో అనూహ్యంగా బలం పుంజుకుంది. బీజేపీ అవకాశాన్ని జారవిడుచుకోవడంతో కాంగ్రెస్ కు కలిసి వచ్చింది.అప్పటి నుంచి వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కాంగ్రెస్ లో చేరారు.దీంతో టికెట్ల కోసం పోటీ పెరిగింది.క్షేత్ర స్థాయిలో ఆశవాహులపై సర్వే నిర్వహించారు.నియోజక వర్గానికి ముగ్గురిని ఎంపిక చేసి అందులో నుంచి ఒకరి అభ్యర్థిత్వం ఖరారు చేయనున్నారు.ప్రస్తుతం స్క్రీనింగ్ కమిటీ పేర్లను పరిశీలిస్తోంది.కాంగ్రెస్ లో గ్రూపులు,స్వేచ్ఛ ఎక్కువ. ఎవరికి వారు తమ అనుచరులకు టికెట్ కోసం పట్టుబడితే అసలుకే మోసం వచ్చే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇద్దరు యువ నాయకులతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టి పి సి సి కార్యదర్శి జేరిపెటి జైపాల్ తీవ్ర పోటీ పడుతున్నారు.దివంగత నేత పి.జనార్ధన్ రెడ్డి ( పీజేఆర్) అనుచరుడుగా సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని పార్టీ విధేయుడిగా ఉంటూ వచ్చారు.టికెట్ కోసం తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించమని అధిష్టానానికి ఇదివరకే ఆయన అప్లికేషన్ సైతం సమర్పించారు.



**బీఎస్పీ–వామపక్షాలతో కలిస్తేనే..**

**పదేళ్ల పాటు అధికారంలో ఉండి అన్ని రకాలుగా బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని ఒంటరిగి పోటీ చేసి ఓడించగల సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదు. రాష్ట్రంలో బీఆర్ఎస్,కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు.త్రికోణ పోటీలో బీఆర్ఎస్ పార్టీకి కొంత మేలు జరిగే అవకాశం ఉంది.ఇలాంటి పరిస్థితులలో ఓట్లు చీలి పోకుండా వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.మునుగోడు ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం వామపక్షాల మద్దతు కోరి విజయం సాధించారు.ప్రస్తుతం వామపక్షాలు బీఆర్ఎస్ కు దూరమయ్యారు. వామపక్షాలను,బీఎస్ పీని తక్కువ అంచనా వేయడానికి వీలులేదు.ప్రతి నియోజక వర్గంలో ఓటు బ్యాంక్ ఉంది. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు ప్రతి నియోజక వర్గంలో ప్రజలతో సంబంధాలు ఉన్నాయి. వామ పక్షాలు, బీఎస్పీ తో అవగహన చేసుకుంటెనే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి పోకుండా ఉంటుంది.కాంగ్రెస్ పార్టీ అవకాశాలను ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటుందో వేచి చూడాల్సిందే.**

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వడ్డెర సామాజిక వర్గానికి చెందిన జరిపేటి జైపాల్ పార్టీ అధిష్టానం తన పేరును ప్రకటిస్తుందని ఆశతో ఉన్నారు. రాష్ట్రంలో ఈ సామాజిక వర్గం నుంచి తాను ఒక్కడే పోటీలో ఉన్నందున కచ్చితంగా టికెట్ నాకే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఇటీవల ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాజీ బిజెపి యువనేత మారబోయిన రఘునాథ్ యాదవ్ సైతం టికెట్ ఆశిస్తున్నారు. పెద్ద జిహెచ్ఎంసి ఎన్నికల్లో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేశారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ సమీకరణల కారణంగా కాంగ్రెస్ పార్టీలో చేరి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.పోటీలో తాను ఉన్నానని యూత్ కెన్ లీడ్,రఘునాథ్ యాదవ్ ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్నారు.ముఖ్యంగా స్థానికంగా ఉన్న యువతలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును రఘునాథ్ యాదవ్ సొంతం చేసుకున్నారు.వీరితోపాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అనుచరుడు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యనారాయణ రావు హోర్డింగ్లు,కటౌట్లు,బ్యానర్లతో నిత్యం సోషల్ మీడియాలో ఉంటూ శేరిలింగంపల్లి రేసులో తానున్నానంటూ హడావిడి చేస్తున్నారు.అయితే ఇక్కడ ముగ్గురితో పాటు ఓ బలమైన సామాజిక వర్గం నేతగా నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు,క్లీన్ ఇమేజ్ ఉన్న బీసీ నాయకుడు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ సైతం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అన్నీ కలిసి వస్తే కండువా మార్చేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు టాక్.ఈ చతుర్ముఖ పోటీలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీలకు అవకాశం కల్పిస్తుందా లేక మరో సామాజిక వర్గానికి కేటాయిస్తుందా అనేది వేచి చూడాల్సిందే.నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిష్టానం ఎవరికి అభయహస్తం ఇస్తుందో,ఎవరికి హ్యాండ్ ఇస్తుందోనని, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తలలు పట్టుకొని పరేషాన్ అవుతున్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

- **ఆరు డిక్లరేషన్లను ఖచ్చితంగా అమలు చేస్తాం.**
- **బీఆర్ఎస్-బీజేపీ దొంగ హామీలు నమ్మి మోసపోవద్దు.**
- **టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అవినీతి రాజ్యమేలుతుందని,తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకోవడం ద్వారా మన జీవితాలను బాగుపర్చుకుందామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లిశంకర్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని మొగిలిగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల విడుదల చేసిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటలకే పరిమితమయ్యారని త్వరలో జరిగే



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు. విచిత్రమేమంటే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు సాధ్యం కాదంటారు. వారిచ్చే హామీలు మాత్రం అమలుకు సాధ్యమని గొప్పలు చెబుతున్నారు. ధనిక రాష్ట్రాన్ని మాత్రం అప్పుల రాష్ట్రంగా చేశారు.తెలంగాణలో బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని వారి దొంగ హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్షి పథకం కింద నెలకు రూ.2500, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామని ఆయన వెల్లడించారు. రైతు భరోసా కింద ఎకరాకు రైతుకు ఏడాదికి రూ.15 వేలు, కౌలు రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, వరి పంటకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్, సామాన్యులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు శంకర్ వివరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# రైతులను మోసం చేస్తున్న నిఖితా కిసాన్ సేవా కేంద్రం

- **తయారీ ఒకచోట.... అమ్మకం మరొకచోట..**
- **సొంత యూట్యూబ్ ఛానల్ తో రైతులను మభ్యపెడుతున్న యజమాని ఆదిశంకర్**

**మేడ్చల్,విశాలభారతి:** దుక్కి దున్ని సేద్యం చేస్తూ పంటలను పండిస్తున్న రైతులను మోసం చేస్తున్న నిఖితా కిసాన్ సేవా కేంద్ర పరిశ్రమ మిర్చి పంట రైతులను నిలువెత్తు మోసం చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ మండల పరిధిలోని బండమాదారం గ్రామ పంచాయతీ పరిధిలో నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో ఏర్పాటు చేసిన ఆయిల్ పరిశ్రమకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా,పన్ను చెల్లించకుండా మిర్చి పంటలకు సంబంధించిన ఆర్గానిక్ మందులను విక్రయిస్తున్నారు.నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసిన యజమాని ఆదిశంకర్ రైతులకు తప్పుడు ప్రచారాలు చేస్తూ రోజుకు లక్షలు సంపాదిస్తున్నారు.కానీ అన్నం పెట్టే రైతులను మోసం చేస్తున్నామని ఆలోచించకుండా మిర్చి పంట దిగుబడి కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందల కిలో మీటర్ల దూరం నుండి వచ్చిన రైతులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు.వేల రూపాయలు పెట్టి రైతులు కొనుగోలు చేసిన రసాయనాలకు ఎలాంటి రసీదులు ఇవ్వకుండా కేవలం కాగితం పైనే రైతు పేరు,తేదీ,ఎంత చెల్లించాడు,డబ్బుల వివరాలు,రసాయనాల వివరాలు తెలుపుతూ చిన్న కాగితంపై ఇచ్చి ప్యాకింగ్ సెక్షన్ పంపిస్తే అక్కడ వారు కాగితంపై పేయిడ్ అని రాసి ఉంటే అందులో ఎలాంటి నూనెలు ఉన్నాయో అవన్నీ ఒక కాటన్ లో ప్యాక్ చేసి రైతులకు అందజేస్తున్నారు.

**జీఎస్టీ పన్నులు సైతం ఎగవేత**

నిఖితా కిసాన్ సేవా కేంద్రంలో రైతులు మిర్చి పంట దిగుబడి కోసం కొనుగోలు చేస్తున్న ఆర్గానిక్ రసాయనాలకు సంబంధించి పన్ను చెల్లించిన రశీద్ ఇవ్వాల్సిన సదరు పరిశ్రమ యాజమాన్యం కేవలం చిన్న పేపర్ ముక్కపై రాసి ఇవ్వడంతో జీఎస్టీ నంబర్ 36AMEPM3245M3ZR పేరుతో తీసుకున్న లైసెన్ నిజమైనదా...? లేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా...! ఒకవేళ నిజమైన లైసెన్సు సదరు జీఎస్టీ అధికారుల నుంచి తీసుకుంటే మిర్చి పంటల దిగుబడి కోసం కొనుగోలు చేసిన రసాయనాల విషయంలో ఎందుకు జీఎస్టీ ఉన్న బిల్లులు రైతులకు ఇవ్వకుండా కేవలం చిన్న పేపర్ ముక్క ఇవ్వడంతో సదరు సంస్థ జీఎస్టీ పన్నులు ఎగవేత చేస్తున్నారని అనే విమర్శలు రైతుల నోటి నుంచి వినిపిస్తున్నాయి.

**తయారీ ఒకచోట.... అమ్మకం మరొకచోట...:**




నిఖితా కిసాన్ సేవా కేంద్ర పేరుతో మిర్చి పంటకు తయారు చేస్తున్న రసాయనాలు సర్వే నంబర్ 214/ఏ,అయోధ్య ఎక్స్ రోడ్, కండ్లకోయ పరిధిలో తయారు చేసి మేడ్చల్ మండల పరిధిలో డోర్ నెంబర్ 278,బండమాదారం గ్రామం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎలాంటి గ్రామపంచాయతీ నుంచి విక్రయ అనుమతి లేకుండా రోజుకు వందలాది మంది రైతుల నుంచి వేల రూపాయలు తీసుకుని ఈ మిర్చి పంట రసాయనాలను విక్రయిస్తున్నారు.ఇదే విషయమై సంబంధిత బండమాదారం గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా మా దగ్గర ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.

**పనిచేసేది ఒకచోట విధులు నిర్వహణ మరోచోట**

శ్రీరంగవరం గ్రామపంచాయతీ కార్యదర్శి బండమాదారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పరిశ్రమకు వచ్చి మాట్లాడడం ఏంటని పలువురు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాయత్రీ పాండు, ఎంపీటీసీ రాజు, పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు



# ఉమ్మడి పాలమూరు జిల్లాను ఏం అభివృద్ధి చేసారో కేటీఆర్ చెప్పాలి

- **అక్టోబర్ 1న నరేంద్ర మోడీ "పాలమూరు ప్రజా గర్జన" సభను విజయవంతం చేయండి.**
- **బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.**



**షాద్ నగర్,విశాలభారతి:** మహబూబ్ నగర్ కు ప్రధాని మోడీ ఎందుకొస్తున్నారని అంటున్న కేటీఆర్ మరి మీరు పాలమూరు కు ఏం అభివృద్ధి చేసారో స్పష్టం చేయాలని,ప్రధాని మోడీ పాలమూరుకు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తున్నారని, మీరు చేసిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయడానికి వస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు,షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.అక్టోబర్ 1 న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "పాలమూరు ప్రజాగర్జన" సభకు ప్రజలు భారీగా తరలిరావాలని గురువారం చౌదరిగూడ మండలం లచ్చంపేట గ్రామంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాలుగా దేశంలో అవినీతిరహిత పాలనను అందిస్తూ, చరిత్రత్మాకమైన మహిళా బిల్లును ప్రవేశపెట్టి, చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి, మొట్ట మొదటి సరిగా తెలంగాణా (ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా)కు వస్తున్నారని అన్నారు.కావున ప్రజలందరూ అక్టోబర్ 1న మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే "పాలమూరు ప్రజా గర్జన" బహిరంగ సభకు వేలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని గ్రామ ప్రజలను ఇంటింటికి వెళ్లి ఆహ్వానించారు.మోడీ తెలంగాణ అభివృద్ధి కోసం 9లక్షల కోట్లకు పైగా కేటాయించారని,
దేశంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా తెలంగాణను, పాలమూరు ప్రజలను మోసం చేసిందని అన్నారు.అనేక సభల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను నిర్మించి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తానన్న కేసిఆర్ ఒక్క ఎకరానికైనా ఇచ్చారా? ప్రజలు ఆలోచించాలని అన్నారు.ప్రాణహిత చేవెళ్ల ద్వారా కృష్ణాజలాల నీరు ఇస్తామని, ఆ రిజర్వాయర్ కు కూడా రూపురేఖలు లేకుండా చేసారని అన్నారు. నిరుద్యోగులను, రైతులను, ప్రజలను, దళితులను, బీసీలను, గిరిజనులను,రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.మళ్ళీ ఎన్నికలొస్తున్నాయి. కేసిఆర్ ప్రభుత్వం ఇంకా ఎన్ని అబద్దపు హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో బోయ కురుమయ్య, సురేష్, యాదయ్య, కృష్ణ, శేఖర్, అంజయ్య, శ్రీనివాస్, మల్లేష్, శివ కుమార్, నవీన్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మియాపూర్,గచ్చిబౌలి డివిజన్లలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఅనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలకు చోటు కల్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వినాయక మండప నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో భక్తులు,కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారితోషికం వద్దు కనీసవేతనం కావాలి

- ఆశా వర్కర్ యూనియన్ మండల నాయకురాలు నవనీత.
- చెవిలో పువ్వుతో ఆశావర్కర్ల వినూత్న నిరసన.



**షాద్ నగర్,విశాలభారతి:** ఆశావర్కర్లకు పారితోషికం వద్దని కనీసవేతనం 18వేలు కావాలని,తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఫరూక్నగర్ తహసిల్దార్ కార్యాలయం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న ఆశావర్కర్ల సమ్మె 4వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆశ వర్కర్ యూనియన్ మండల నాయకురాలు నవనీత మాట్లాడుతూ తమ సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీసవేతనం 18వేలకు పెంచి ఫిక్స్డ్ వేతనం అందించాలని , టిబి స్ఫూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టి.బి, లెప్రసీ, కంటివెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆమె అన్నారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ నాయకురాలు లలిత, రాధిక, సుజాత, వసంత, అంజలి, సరిత, లక్ష్మి, యాదమ్మ, కవిత, చంద్రకళ, పావని, పారిజాత, జ్యోతి, మాధవి, సుమలత, అనిత, కీర్తన, పార్వతి, మౌనిక, సునీత, వసంత, సుజాత, మంజుల, అరుణ, శంకరమ్మ, లింగమ్మ, విజయ, చంద్రకళ, మరియమ్మ, సుకన్య, మణెమ్మ, లావణ్య, రమాదేవి, లలిత, నాగమణి, భాగ్యలక్ష్మి, భాగ్య, అమృత, జయమ్మ, ఫరీదా బేగం, సబిత, రాణి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదలకు వరం

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ**

శేరిలింగంపల్లి,విశాలభారతి: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గ పరిధిలోని అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.9.21 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలిపారు.వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు జంగం గౌడ్,దొడ్ల రామకృష్ణ గౌడ్,జిల్లా గణేష్,ఎండి ఇబ్రహీం,కాశీనాథ్ యాదవ్,శ్రీధర్ రెడ్డి,సుధాకర్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్, ఆదిత్య నగర్,ప్రశాంత్ నగర్, రామ్ నరేష్ నగర్ కాలనీల లో రూ.1.68 కోట్ల అంచనావ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్లు,సెంట్రల్ డివైడర్ నిర్మాణం పనులకు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి,ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో నియోకజకర్గాన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామిగా తీర్చిదితానని పేర్కొన్నారు. హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల సెంట్రల్ డివైడర్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరమనారు.మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యతలో ఎక్కడ రాజీ పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక మిలాద్ ఉన్ నబీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్
- జహంగీర్ దర్గాలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ

**షాద్ నగర్,విశాలభారతి:** క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక మిలాద్ ఉన్ నబీ పర్వదినం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని పవిత్ర క్షేత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువత ఆధ్వర్యంలో అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ''అల్లా ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారని, మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం అంతటా వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.ముస్లింల విశ్వాసం ప్రకారం ప్రవక్త ముహమ్మద్ పండుగను ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియనివ్వడం లేదు

- ప్రధానమంత్రి మచ్చ సంపద యోజన పథకం కింద చేపల పంపిణీ.
- బీజేపీ యువ మోర్చా నాయకులు కుమ్మరి మహేష్.

**షాద్ నగర్,విశాలభారతి:** గ్రామాలలో ప్రతి చెరువులో వదిలే చేపపిల్లలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి మచ్చ సంపద యోజన పథకం కింద వచ్చాయని,కానీ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను మోసం చేస్తూ వారికి ఈ పథకం గురించి తెలవనివ్వకుండా మేమే ఇస్తున్నామని గొప్పలు చెబుతుందని బీజేపీ యువ మోర్చా నాయకులు కుమ్మరి మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీరు సొమ్మొకడిది సోకొకరిది అన్నట్టుగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న చాలా పథకాలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేనవేనని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని బయటికి రానీయకుండా చేయడం ప్రభుత్వానికి చాలా సిగ్గుచేటుగా భావిస్తున్నామన్నారు.ప్రజలు పిచ్చోళ్ళు కాదని మీకు తగిన గుణపాఠం చెప్పే తీరుతారని, పైగా ముదిరాజుల యొక్క ఐక్యత రాష్ట్రప్రభుత్వాన్ని కదిలించే విధంగా ఉంటుందని మాకు విశ్వాసం ఉందన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# ప్రతి పల్లె ఆదర్శ గ్రామమే

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 8 కోట్ల 45 లక్షలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- ఊట్ల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి:** ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ పల్లెలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోని అత్యుత్తమ గ్రామ పంచాయతీలుగా నిలుస్తూ అవార్డులు పొందుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీలలో 8 కోట్ల 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఊట్ల గ్రామపంచాయతీలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూర్తి పారదర్శకతతో ప్రణాళికాబద్ధంగా గ్రామాలకు నిధులను కేటాయిస్తూ ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, కార్యకర్తలు, ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఆర్థిక భరోసా



షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.



**షాద్ నగర్విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలన్న ఉద్దేశంతో, ఉచిత చేపపిల్లలను సరఫరా చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని కొత్తపేట, కొండారెడ్డిపల్లి గ్రామాలలో గంగమ్మ తల్లికి పూజలు చేసి, చెరువులలోకి చేపపిల్లలను వదిలారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య వృత్తి కుదేలై దానిపై ఆధారపడిన మత్స్యకారుల జీవితాలు ఛిన్నాభిన్నమయ్యాయని, మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపాలనే తలంపుతో సీఎం కేసీఆర్ 2016లో ఉచిత చేపపిల్లల పంపిణీని ప్రారంభించారన్నారు. మత్స్యకారులు గతంలో ఎన్నో కష్టాలను అనుభవించేవారని, కానీ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని,ఈపథకం ద్వారా మత్స్యకారుల జీవితాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయన్నారు.ఉచిత చేపపిల్లల పంపిణీ పథకంతో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి భారీగా పెరిగిందని,చేపలు దిగుమతి చేసుకొనే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఫిషరీస్ అధికారిని సుకీర్తి, గ్రామ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, ఎంపిటిసి మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, సర్పంచులు తలసాని వెంకటరెడ్డి, శ్రీలతశ్రీనివాస్, కృష్ణయ్య, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ పంతులు, కుంటి లక్ష్మయ్య, మామిడి యాదయ్య గౌడ్, కుమార్ గౌడ్, జగన్ రెడ్డి, గణేష్ గౌడ్, మత్స్యకారులు జంగయ్య, అల్లే సంతోష్ కుమార్, గణేష్, నాగేష్, ప్రవీణ్, రవి, సత్తయ్య, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



# యువతకు మార్గదర్శకుడు భగత్ సింగ్

**బీజేపి రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి:** భగత్ సింగ్ యువతకు మార్గదర్శకుడని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఇస్నాపూర్ చౌరస్తాలో "తిరంగా యూత్ ఆఫ్ ఇండియా" వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదించి దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన యోధుడు యువతకు మార్గదర్శకుడు భగత్ సింగ్ అని కొనియాడారు. స్వాతంత్ర్య కాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమ తరంగంగా ఆంగ్లేయులపై ఎగిసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వాములు చేశారని చెప్పారు. భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరంగా యూత్ ఆఫ్ ఇండియా సభ్యులు, యస్.ఆర్.కే యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు సభతోనే మోడీ ఎన్నికల శంఖారావం

- ఇక అవినీతి ప్రభుత్వానికి నూకలు చెల్లనున్నాయి.
- బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్.

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోడీ పాలమూరు పర్యటనతో తెలంగాణలో బీజేపీ ఎన్నికల శంఖారావం పూరించబోతుందని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అముడపురం నర్సింహ గౌడ్ లు అన్నారు.గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షుడు నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో పాలమూరు ప్రజాగర్జన బహిరంగ సభ సన్నాహాక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరులో జరిగే ప్రధాని మోడీ సభను 2023 ఎన్నికల శంఖారావం సభగా వారు అభివర్ణించారు. బహిరంగ సభను చాలా ప్రతిష్టాత్మకంగా బీజేపీ నాయకులు తీసుకున్నారని,ఈ బహిరంగ సభకు కనీసం లక్షన్నర మందిని తరలించేలా జన సమీకరణపై దృష్టిపెట్టామని వివరించారు. రాష్ట్రంలో కేసిఆర్ పాలన అవినీతిమయం అయిందని, మోడీ సభతో అవినీతి ప్రభుత్వానికి నూకలు చెల్లనున్నాయని వారు అన్నారు. ఆశావర్కర్ల సమ్మెకు బీజేపీ నాయకుల సంఘీభావం. కేశంపేట మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఆశ వర్కర్ల వేతనం పెంచాలని, ఆశ వర్కర్లు ప్రతి ఇల్లు తిరిగి వాళ్లు చేసే సేవ హర్షానీయమన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆశా వర్కర్లకు అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచేవిధంగా బీజేపీ చూసుకుంటుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఆయా కార్యక్రమాలలో బీజేపీ జిల్లా నాయకులు మోటె శ్రీనివాస్, సీనియర్ నాయకులు విట్టల్ గౌడ్, జిల్లా సంస్కృతిక శాఖ కోకన్వీనర్ నరేందర్ రెడ్డి, బీజేపీ యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి మహేష్, మండల ఉపాధ్యక్షులు హరికృష్ణ, శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిగురు శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, రమేష్, చందు, చాకలి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

